# వానదేముడా !

పన్నెండు ధాన్యాలు వానదేముడా !
పంట చేలు పండాలి వానదేముడా !

పంట చేలు పండాలి వానదేముడా !
మా కడుపు నిండాలి వానదేముడా !

పేద సాద బతకాలి వానదేముడా !
కూలినాలి దొరకాలి వానదేముడా !

తుళ్ళుమన్న బావ వానదేముడా !
పరిగెత్తుకుని రావాలి వానదేముడా !

ఊరెళ్ళిన బావ వానదేముడా !
ఉరికురికి రావాలి వానదేముడా !

చేటంత మబ్బు పట్టి వానదేముడా !
చెరువంత నిండాలి వానదేముడా !

తూర్పున మబ్బు పట్టి వానదేముడా !
తుళ్ళి తుళ్ళి కురవాలి వానదేముడా !



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉత్తరాన మబ్బు పట్టె వానదేముడా
ఉరిమురిమి కురవాలి వానదేముడా

కురవాలి కురవాలి వానదేముడా
కుంభ వృష్టి కురవాలి వానదేముడా

డబ్బుకు తవ్వెడు ధాన్యం వానదేముడా
అందరికీ దొరకాలి వానదేముడా

ఈ పాట కృష్ణా జిల్లాలో మా అమ్మమ్మగారి ఊరు చల్లపల్లికి దగ్గరలోని వెంకటాపురం గ్రామంలో పాడుకుంటారు అని మా దుర్గయ్య బాబాయి చెప్పాడు.

ధన్యవాదాలు దుర్గయ్య బాబాయి.

Keywords: vAnadEmuDA pATa, vAna dEvuDA jAnapada pATalu, krishNA jillA jAnapada sAhityam, venkaTApuram grAmam



PDF created with pdfFactory trial version www.pdffactory.com